# నవయువ ప్రజాసేవకుల (పరిపాలన 2.0)
# ఎన్నికల హామీ పత్రము - 2021



**కొక్కిలిగడ్డ రామాంజనేయులు** B.Com.,

**సర్పంచ్ అభ్యర్థి, మోటుపల్లి**

## ప్రజాహక్కుల పరిరక్షణ కొరకు...

మోటుపల్లి పంచాయితీని చారిత్రాత్మకంగా వెనుకబాటుకు గురిచేసిన అవినీతి, అసమర్ధ నాయకుల పరిపాలనను అంతమొందించి **"ప్రతి సామాన్యునికి న్యాయం చేసే లక్ష్యంతో"** గత పంచాయితీ పాలనకు పూర్తి భిన్నంగా పంచాయితీ ప్రజల జీవన ప్రమాణాల (జీవితాలు)ను మెరుగుపరచే ఉద్దేశంతో **"పంచాయితీ పరిధిలోని ప్రతి గ్రామంలో ఉన్న వేరువేరు సమస్యలను దృష్టిలో ఉంచుకొని, మనందరి అభివృద్ధి కొరకు"** మన ఎన్నికల హామీపత్రమును రూపొందించినాము.

**ఉనికి :**

- మూడు గ్రామాల (జీడిచెట్లపాలెం, యాదవపాలెం, అడవీధిపాలెం)కు చెందిన గత 40సం॥ల ఇళ్ళ స్థలాల సమస్యను ప్రత్యక్షంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యుల దృష్టికి తీసుకొని వెళ్తాం.
- ప్రస్తుతం మన పంచాయితీలో ఉన్న సీతారాంపురం (యస్.టి.)కాలనీగా పిలువబడుతున్న గ్రామానికి ఆ గ్రామ ప్రజల ఇష్టం మేరకు వారు కోరుకుంటున్న **"లక్ష్మీపురం"** అనే పేరును అధికారికంగా నామకరణం చేసి ప్రభుత్వ రికార్డులలో ఆ పేరు వచ్చేటట్లు చేస్తాము.

**త్రాగు నీరు, నీటి సరఫరా మరియు నిర్వహణ :**

- ప్రతి 3నెలలకు, సం॥కు నాలుగుసార్లు చొప్పున మంచినీటి ట్యాంకులను క్లీనింగ్ చేసి తద్వారా శుభ్రమైన మంచినీటిని పంచాయితి ప్రజలకు అందిస్తాము.
- స్వచ్ఛమైన, శుభ్రమైన త్రాగునీరు లేని గ్రామాలకు మంచినీటి వసతి కల్పిస్తాము.

**రోడ్లు, రవాణా :**

- పంచాయితీ పరిధిలో సి.సి.రోడ్ల వసతి లేని గ్రామాలకు సి.సి.రోడ్డు నిర్మిస్తాము. అలాగే అడవీధిపాలెం – కడవకుదురు రోడ్డును పునర్నిర్మిస్తాము మరియు అడవీధిపాలెం – పందిళ్ళపల్లి రోడ్డును మరమ్మత్తులు చేయిస్తాము.
- జీడిచెట్లపాలెం – కుంకుడుచెట్లపాలెం మరియు ఉప్పుపర (బాడవ) – సముద్రతీరం రోడ్ల ఆవశ్యకతను గుర్తించి సుమారుగా 350 మత్స్యకార కుటుంబాలకు ఈ రోడ్డు మార్గంద్వారా పెంపొందించుటకు ఈ సమస్యను రాష్ట్ర అటవీశాఖ మంత్రివర్యులు దృష్టికి తీసుకొని వెళ్ళి తద్వారా ఆ రహదారులను నిర్మిస్తాము.

**వ్యవసాయం :**

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలైన PM Kisan, PMKSY, PMFBY, YSR రైతుభరోసా, సబ్సిడి విత్తనాలు, ఇలాంటి మరెన్నో పథకాలను పంచాయితీ పరిధిలోని రైతులు పొందడంలో ఇబ్బందులు ఎదురైనా వాటిని తొలగించి లబ్ది చేకూరేలా చేస్తాము.
- పంచాయితీ పరిధిలోని ప్రతి రైతును వ్యవసాయ శాస్త్రవేత్తలతో అనుసంధానం చేసి ఉత్తమ వ్యవసాయ పద్ధతులను అనుసరించేటట్లు చేస్తాము. దీనిద్వారా రైతులకు అనవసర క్రిమిసంహారక మందులు, రసాయనిక ఎరువులకు వినియోగించే ఖర్చు తగ్గించి పంటమార్పిడితో వచ్చే ప్రయోజనాలు – ఇలా మరెన్నో నూతన పద్ధతులను రైతులు నేర్చుకోవడం ద్వారా వ్యవసాయం లాభసాటిగా మారుతుంది.
- పంచాయితీ పరిధిలో ఉన్న పంటకాలువ చివరి(చాకలివారితోట) వరకు సాగునీటిని రప్పించి పంట పొలాలకు అందిస్తాం.

**ఉద్యోగులు :**

- పంచాయితీ పరిధిలో పనిచేస్తున్న చిరు ఉద్యోగులను యధావిధిగా కొనసాగిస్తాం. (గమనిక: ఏదైనా ఒక వర్గం వారికి మాత్రమే సేవలందించేవారికి ఈ నిబంధన వర్తించదు). పంచాయితీ పరిధిలో సృష్టించబడే ఏ ఉద్యోగాలైనా ప్రతిభ ఆధారంగా మాత్రమే ఎంపిక చేస్తాం.

**ఉపాధి :**

- పంచాయితీ పరిధిలో "చేతి వృత్తులు"ను ప్రోత్సహించి కొత్తగా ఉపాధి అవకాశాలను సృష్టిస్తాము.
- MGNREGS (కరువు పని / ఉపాధి హామీ పని)లో ప్రతి కుటుంబానికి కనీసం 100రోజుల పనితో పాటు పని మరియు వేతనం పొందడంలో ఏర్పడిన పలురకాల సమస్యలను క్యాంపులు నిర్వహించుట ద్వారా పరిష్కారం చేస్తాము.

**విద్య :**

- పంచాయితీ పరిధిలో గ్రంథాలయం ఏర్పాటు చేస్తాము. దానికి అనుసంధానంగా దినపత్రికలను అందుబాటులో ఉంచుతాము.
- స్కూల్ స్థాయి నుండే విద్యార్థులందరికి 'కెరియర్ గైడెన్స్' (Career Guidence) అందేవిధంగా చూస్తాం.

**వైద్యం :**

- ప్రభుత్వ మరియు ప్రైవేట్ వైద్యసిబ్బంది సహకారంతో పంచాయితి పరిధిలో 'ఉచిత వైద్యశిబిరాలు' నిర్వహిస్తాం.

**మహిళా సాధికారత :**

- గత 18సం॥ల పంచాయితి చరిత్రలో మొట్టమొదటిసారిగా **ఉపసర్పంచ్** పదవిని మహిళకు కేటాయిస్తాం.
- మహిళలకు కుటీర పరిశ్రమలు స్థాపించుకునేలా, తద్వారా వారి జీవితాలు అభివృద్ధి చెందేలా ప్రభుత్వ సదుపాయాలను వారికి తెలియజేసి తమ గ్రామంలోనే ఉపాధి సృష్టించుకునేవిధంగా చేస్తాం.

**పరిపాలనలో నూతన సంస్కరణలు :**

- ప్రతి ఒక్క ఊరిలో ఉన్న వీధి స్థంబాలకు నూతన క్రమసంఖ్యను ఏర్పాటు చేసి దీనిద్వారా నిర్దిష్ట సమయంలో వీధిలైట్ల సమస్యలను పరిష్కరిస్తాం.
- పంచాయితీ పరిధిలో వారాంతపు సంతలు (మినీ మార్కెట్) ఏర్పాటు చేస్తాం.
- పంచాయితీ పాలనలో (కార్యాచరణ కమిటీ, లబ్దిదారుల ఎంపిక కమిటీలు మరియు వార్డు మెంబర్లు) అన్ని గ్రామాలకు ప్రాతినిధ్యం కల్పిస్తాం.
- పంచాయితీ పరిధిలో జరిగే ప్రతి గ్రామసభలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనే విధంగా దండోరాలు,

SMS alerts ద్వారా గ్రామసభ నిర్వహణకు ముందుగానే ప్రజలకు సమాచారాన్ని తెలియజేస్తాం.

- ప్రభుత్వం సచివాలయ నోటీస్ బోర్డు ద్వారా ప్రజలకు తెలియజేసే సమాచారాన్ని ప్రజలు సచివాలయం వద్దకు వెళ్ళకుండానే తమ గ్రామంనుండే తెలుసుకునేవిధంగా 4 నోటీస్ బోర్డులతో పాటు వాట్సప్, డిజిటల్ నోటీస్ బోర్డు ఏర్పాటు చేస్తాం.

**పర్యాటకం :**

- కాకతీయుల కాలం నాటి మహా ఓడరేవుగా పేరుపొందిన "దేశీయ కొండ పట్టణం" ప్రస్తుత మోటుపల్లి పరిధిలో ఉన్న పురాతన రామాలయం, వీరభద్రుని ఆలయాల సందర్శనతో పాటు బీచ్‌ను కూడా గొప్ప పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతాము.

**అవగాహన కార్యక్రమాలు :**

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై అవగాహనా కార్యక్రమాల ఏర్పాటు, ఇతర "ప్రజా ఆవశ్యక కార్యక్రమాలపై" కూడా అవగాహక కార్యక్రమాలు ఏర్పాటే చేస్తాం.

**పంచాయితీ అభివృద్ధికి ప్రోత్సాహక అవార్డులు :**

- ప్రతి ఏటా పంచాయితీ పరిధిలో అత్యుత్తమ ప్రజాసేవ చేసిన వారికి రూ. 15,000/-ల నగదు బహుమతితో పాటు గుర్తింపు పత్రం అందజేస్తాము. (ప్రజాప్రతినిధులకు, ప్రభుత్వ ఉద్యోగులకు మినహాయింపు ఉంటుంది)

**గమనిక :** పైన పేర్కొనబడిన కొన్ని ప్రధాన సమస్యలకు పరిష్కారమార్గాలను గుర్తించినాము. ఇవే కాక, మీ వద్ద వున్న మరికొన్ని సమస్యలను కూడా మా దృష్టికి తీసుకొని వస్తే వాటిని కూడా పరిష్కరిస్తాం.

## మోటుపల్లి పంచాయితీ ప్రజల సమస్యలపై గెలుపే మా లక్ష్యం

## ప్రజాసేవే దీనికి మార్గం

అనే సిద్ధాంతాన్ని నమ్మి ప్రస్తుతం ఎంతో కొంత ప్రజాసేవ చేస్తున్నప్పటికీ మన పంచాయితీలో ప్రతీ ఒక్కరికి సేవ చేసుకునే అవకాశం (సర్పంచ్ మరియు వార్డు మెంబర్లు)గా ఎన్నుకుంటారని ఆశిస్తున్నాము.

మీ...

**నవయువ ప్రజాసేవకులు**

**సర్పంచ్ మరియు వార్డు మెంబర్ అభ్యర్థులు**

**గ్రామాల పురోభివృద్ధి - గ్రామ సభల సక్రమ నిర్వహణతోనే సాధ్యం**

- కొక్కిలిగడ్డ రామాంజనేయులు, మోటుపల్లి సర్పంచ్ అభ్యర్థి